


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
18 వ వసంతంలోకి





శుక్రవారం 31 జనవరి 2025 పేజీలు 10

# మహాత్మాగాంధీకి ఘన నివాళులు

## రాష్ట్ర గవర్నర్-రాష్ట్ర ముఖ్యమంత్రి-రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం లంగర్ హౌజ్‌లోని బాపూఘాట్‌వద్దగల గాంధీ సమాధి వద్దకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,రాష్ట్ర ముఖ్యమ ంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ విచ్చేసి, ప్రత్యేకంగా సమాధివద్ద పూలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడ ను ంచి వారు గాంధీజీ విగ్రహానికి వెళ్ళి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనం తరం జరిగిన సర్వమత ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులతో ప్రత్యేకం గా కరచాలనం చేశారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిష న్‌నుకూడ వారు ప్రత్యేకంగా తిలకించారు. మిగతా 2లో



# పడకేసిన పారిశుద్ధ్యం

- జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెత్తడబ్బాల్లో చెత్త కిందపడి రోడ్లపైకి..
- పట్టించుకోని అధికారులు





హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్లలో పారివుధ్యం పడకేసింది. ఎక్కడ పడితే అక్కడ చెత్తపేరుకుపోయి పెంటకుప్పలను తలపిస్తున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెత్తకుప్పలు నిండి, చెత్త అంతా రహదారులపైకి వస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకుని సమస్యను పరిష్కరించాలని ఆయా డివిజన్ల ప్రజలు కోరుతున్నారు. నిండిపోతున్న చెత్తడబ్బాలు. మిగతా 2లో

# అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలి

## ఎమ్మెల్యే ముఠా గోపాల్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు పూర్తయిన ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నేటికీ సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చలేదని ఎమ్మెల్యే ముఠా గోపాల్ విమర్శించారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకు ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ గాంధీనగర్ పార్క్ వద్ద, ముషీరాబాద్ డివిజన్ బాపూజీ నగర్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి గణ నివాళులు అర్పించి వినతి పత్రం మిగతా 2లో

# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది




## స్పీకర్ గడ్డం ప్రసాద్

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 34 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృాఎత్తిలో సేవలందించిన బి కోకిల ఉద్యోగ విరమణ అభినందన సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా 2లో

# విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం –బీసీ విద్యార్థి సంఘం (తెలంగాణ)ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'బీసీ విద్యార్థుల సమర శంఖారావం' కార్యక్రమం జరిగింది.తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్షనేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి(బీఆర్ఎస్), ఎంపి ఈటెల రాజేందర్(బీజేపీ),జాన్ వెస్లీ(సీపీఎం,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి),జాజుల శ్రీనివాస్‌గౌడ్(బీసీ సంక్షేమం సంఘం జాతీయ అధ్యక్షుడు), కుందారం గణాషాచారి (బీసీ సంఘాల జేఏసీ ఛైర్మెన్), పలు యూనివర్సిటీల బీసీ విద్యార్థి సంఘాలనేతలు, వివిధ జిల్లాల బీసీ విద్యార్థ సంఘాల నేతలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. తమ సంఘీభావం తెలిపారు.ఎమ్మెల్సీ సిరికొండ మదుసూదనాచారి ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఫీజురీయింబర్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ,స్కారల్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కోరారు.ఎంపీ ఈటెల మాట్లాడుతూ పదేళ్ళుపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఉన్న బకాయిలను తాము ఇవ్వలేమని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని ఇది సరికాదని బకాయిలను రాష్ట్రప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, సంవత్సరం అవుతున్నా ఈ విద్యాసంవత్సరం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించలేదన్నారు. బకాయిలను, ,స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్ చెల్లించాలని కోరారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ .స్కాలర్‌షిప్‌ల చెల్లింపుల వల్ల విద్యార్థులకే కాకుండా ఆ విద్యార్థి పేరెంట్స్ మొత్తంగా కుటుంబంలో శాంతి నెలకొంటుందని అన్నారు.రాష్ట్రప్రభుత్వం కొత్త రోడ్లు వేసింది లేదు కొత్తపనులు చేసింది లేదని సంవత్సర కాలంగా చేసిన అభివృద్ధి పనులేమీ లేవని ఈటెల ఆగ్రహం వ్యక్తం చేసారు. బీజేపీ అనుబంధ విద్యార్థి యువజన సంఘాలు కూడా ఫీజురీయింబర్స్‌మెంట్ సమస్యపై ఉద్యమిస్తుందని, బీసీ సంక్షేమ సంఘంచేస్తున్న ధర్నాకు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు..ఎంబీఏ,ఎంసీఏ ,ఇంజనీరింగ్ ఇతర చదువులు పూర్తి అయినా ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోవడంతో కాలేజీలు విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని అన్నారు. పై చదువులకు, లేదా ఉద్యోగాలకు వెళ్ళలేకపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, పార్టీల మధ్యపంచాయితీ కాదని, బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.14లక్షల మంది విద్యార్థులే కాదు 14లక్షల కుటుంబాల్లో శాంతి లేకుండా ఉందన్నారు. ఎగ్జామ్ ఫీజు కట్టించడంలేదని, పరీక్షలు రాయించడం లేదని అన్నారు. అవమానంతో కొందరు విద్యార్థులు ఆత హత్యపాలవుతున్నారని అన్నారు. టీచర్లకు జీతాలు కూడా ఇవ్వలేనిపరిస్థితి ఉందని అన్నారు. లెక్చరర్లు, విద్యార్థుల కుటుంబాల్లో శాంతి లేకుండా పోయిందన్నారు. పేదలకు విద్యను దూరం చేస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిస్కారానికి బీజేపీ కృషిచేస్తుందన్నారు.విద్యార్తుళ పట్ట దుర్మార్గంగా ప్రవర్తిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సీపీఎం నూతన కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ పాలక పక్షాలు , అగ్రవర్ణాలు ఎప్పుడూ ప్రజలు, బీసీఎస్సీ ఎస్టీ మైనార్టీసామాజిక వర్గాల అభివృద్ధిపై శ్రద్ధ చూపరని ఆగ్రహం వ్యక్తం చేసారు. 'సీపీఎం అధికారంలో ఉందా? లేదా?ఎంత మంది ఎమ్మెల్యేలు ఉన్నారని చూడదని' ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరు చేస్తుందని, సీపీఎం అనుబంధ సంఘాలు ఫీజురీయింబర్స్‌మెంట్‌పై ఉద్యమిస్తుందన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం 4600కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.రాష్ట్రసచివాలయం ముట్టడి చేసి, తాళ్ళాలు వేస్తేమన్నారు. ఆసరా పించన్లు ఇస్తున్న ప్రభుత్వం పేద విద్యార్థులకు ఫీజు బాకాయిలు ఎందు కు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గ్రీన్ చానల్ ద్వారా వెంటనే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరారు. కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను ఎందుకు చెల్లించడం లేదన్నారు. అగ్రకులాల పేదలు కాలేజీలు పెట్టుకుంటే ఆ కాలేజీలు కూడా న డిచే పరిస్థితి లేదన్నారు. చలో హైదరాబాద్ పెట్టి సచివాలయం ముట్టడి చేస్తామన్నారు. సామాజిక ఉద్యమ పోరాటాన్ని తెలంగాణఉద్యమంలా చేస్తామన్నారు.ప్రైవేట్ యూనివర్సిటీల్లో కూడా రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. విద్య రాజ్యాంగ హక్కు అని అది బీసీల సామాజిక హక్కు అని అన్నారు. చదువులేకుంటే కులవృత్తివైపు విద్యార్థులు మళ్ళే ప్రమాదం ఉందని అన్నారు. సంక్షేమపథకాలు ఇస్తున్న ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం పై దృష్టి పెట్టాలని, రాష్ట్రబడ్జెట్‌లో ఫీజురీయింబర్స్‌మెంట్స్ కు కొంత బడ్జెట్ కెటాయిస్తే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.ఉచిత విద్య రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు బడుగు బలహీన వర్గాల విద్యార్థుల హక్కు అని జాజుల అన్నారు. ఫీజుల బకాయిల ఇచ్చేవరకు ఉద్యమం ఆగదన్నారు. పూర్తి ఫీజులు అమలు చేసేవరకు ఉద్యమిస్తామన్నారు. కాంగ్రెప్‌పార్టీపై సమరభేరిని విజయవంతం చేసిన విద్యార్థిలోకానికి ఆయన అభినందించారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసా రు. వారంలో సమస్య పరిష్కరించకపోతే విద్యార్థులచే సచివాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

గాయకుడు రామలింగం బృందం డప్పు స్వామి(తెలంగాణ కళాకారుల జాగృతి అధ్యక్షుడు), వడ్డె భానుప్రకాశ్ వెంకటేశ్ తుంగా, గంగరాజు గుండెబోయిన– బీసీ ఉద్యమ గీతాలు ఆలపించారు. మహే శ్‌యాదవ్ సభాధ్యక్షత వహించారు.విక్రంగౌడ్, నాగరాజు, కొప్పుల సత్యానా రాయణ,పాలకుర్తి కిరణ్‌గౌడ్,శ్యాం,.ప్రభంజన్‌యాదవ్, బి.మణిమంజరి, డి.తా రకేశ్వరి,కే.గౌతమి,సంధ్యారాణి,ఎం.శైలజ,శ్యామల ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

### వేకెంట్ ల్యాండ్ టాక్స్ రాకుండా తొలగించాలని వినతి

### అధికారులకు సమస్యను వివరించి వేకెంట్ ల్యాండ్ టాక్స్ రాకుండా తొలగించాలని సూచించిన ఎమ్మెల్యే



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:ఎల్బీనగర్ నియోకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని వారి నివాస గృహంలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బి.ఆర్..ఎస్ అద్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి సమక్షంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోగుల రాంబాబు 118 జి.ఓ ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పోంందిన ఇంటి యజమానులకు, ఇంటి పన్ను (పిటిన్) తో పాటు వేకెంట్ ల్యాండ్ టాక్స్ నోటీసులు (విఎల్‌టిఎన్) కూడావస్తున్నాయని, అట్లా వచ్చిన వైదేహినగర్ నార్త్ కాలనీ, వైదేహినగర్ కాలనీ ఇంటి యజమానుల లిస్టును ఎమ్మెల్యే దేవిరెడ్డికి అందజేస్తు 118 జి.ఓ ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఇంటి యజమానులకు ఇంటి పన్ను మాత్రమే రావాలని వారికి వేకెంట్ ల్యాండ్ టాక్స్ రాకుండా తొలగించాలని కోరుతు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే జిహెచ్‌ఎమ్‌సి ప్రధాన కార్యాలయంలోని జిహెచ్‌ఎమ్‌సి అధికారులతో ఫోన్‌లో సంప్రదించి దీనికి సంబందించిన విషయాలను తమరికి రిప్రజెంటేషన్ పంపిస్థామని, 118 జి.ఓ ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఇంటి యజమానులకు, ఇంటి పన్ను మాత్రమే ఉండాలని, వారికి వేకెంట్ ల్యాండ్ టాక్స్ రాకుండా తొలగించాలని తెలిపారు. ప్రజల ఇబ్బందులను ఎప్పటికపుడు తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి ఈ సందర్భంగా పోగుల రాంబాబు దన్యవాదాలు తెలియజేశారు.

## సిపిఎం రాష్ట్ర నూతన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన అంబాల

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :సిపిఎం రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కుల వివక్ష పోరాట కమిటి నుండి ఎదిగి వచ్చిన నాయకుడు అన్నారు. తనకు చిరకాల ఉద్యమ మిత్రులని, చేతి వృాఎత్తుల సమన్వయ కమిటీలో తాను ఉద్యమ కార్యకర్త గా ఉన్నవుడు తమ కార్యాలయం, కుల వివక్ష పోరాట కమిటి కార్యాలయలు ఒకే భవనంలో ఉండేవన్నారు.తనతో అనేక ఉద్యమ సమస్యల పైన మేదోపరమైన చర్చ జరిగేదని చెప్పారు. సామాజిక పరిజ్ఞానం ఉన్న వ్యక్తిగా, అట్టడుగు వర్గం నుండి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నిక కావడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ పాల్గొన్నట్లు తెలిపారు.




# పడకేసిన పారిశుద్ధ్యం

**మొదటి పేజి తరువాయి :**.హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ల పరిధిలోని విజయవాడ హైవే రహదారి పక్కన వార్డెన్ రెడ్డి స్కూల్ వద్ద, సంగం హోటల్ రోడ్డు, హయత్ నగర్ రాఘవేంద్ర హోటల్ పక్కన, పోలీస్ స్టేషన్ పక్కన, భాగ్యలత డీర్‌పార్క్ వద్ద జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెత్తడబ్బాల్లో ప్రజలు వేసే చెత్త నిండిపోయి, కింద పడుతోంది. కిందపడిన చెత్త అంతా రోడ్లపైకి వచ్చి చిన్నపాటి డంప్‌యార్డులను తలపిస్తున్నాయి. హైవేను ఆనుకుని ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా, చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతోపాటు ఆయా డివిజన్లలోని కాలనీల్లో సైతం చెత్త శుభ్రం చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కాలనీల్లో అయితే రోడ్లపై చెత్త పెంటకుప్పలను తలపిస్తున్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకుని సమస్య పరిష్కరించాలని, స్వచ్ఛ భారత్ లాంటి కార్యక్రమాలను చేపడుతున్నారే తప్ప క్షేత్ర స్థాయిలో ఎక్కడ కూడా శుభ్రతను పాటించడం లేదని ప్రజలు అంటున్నారు. తమ డివిజన్లను స్వచ్ఛతలో ముందుంచాలని కోరుతున్నారు.

## మహాత్మాగాంధీకి ఘన నివాళులు

**మొదటి పేజి తరువాయి :**అదేవిధంగా రాష్ట్ర మంత్రులు తు మ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, సి.ఎం. సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,రాష్ట్ర డి.జి.పి. డా.జితేందర్,పి.సి.సి. అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌడ్,బి.సి. కమీషన్ ఛైర్మన్ జి. నిరంజన్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌తోపాటు పలు శాఖల ఉన్నతాధికారులు,పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదిత రులు పాల్గొని జాతిపితకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి, హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, డి.ఏ.ఓ. శ్రీదేవి, గోల్కొండ డివిజన్ తహసిల్దార్ దండు అహల్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది



**మొదటి పేజి తరువాయి :**ఈ కార్యక్రమ ంలో భాగంగా గడ్డం ప్రసాద్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గడ్డం ప్రసాద్‌ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పదవీ విరమణ చేస్తున్న కోకిలని శాలువాతో సత్కరించి నూతన వస్త్రాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం సాయి బాబాని పాఠశాల సిబ్బంది సత్కరించి మెమొంటో అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్యామల, పాఠశాల సిబ్బంది, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలి

**మొదటి పేజి తరువాయి :**అందజేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 రోజుల్లో ఇచ్చిన హామీల నెరవేరుస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టాక అబద్ధాలు చెబుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల ను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బి ఆర్‌ఎస్ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జై సింహా, గాంధీనగర్ డివిజన్ సెక్రెటరీ శ్రీకాంత్, ముషీరాబాద్ సెక్రెటరీ ఆకుల అరుణ్ కుమార్, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ముఠా నరేష్, మీడియా ఇన్చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, వున్న సత్యనారాయణ, శివ ముదిరాజ్, గడమే శ్రీనివాస్, దీన్ దయాల్ రెడ్డి, టెంట్ హౌస్ శ్రీనివాస్, బాబురావు, పాశం రవి, కుమారస్వామి, హనుమంతు, జాంగిర్, భాస్కర్, సంతోష్,విటల్, చందు, సుధాకర్ గోవింద్,గోరకనాథ్, యాసీన్, గంట, రాజు, గౌస్ జావిద్ ఖాన్, వంశీ,నాని శ్రీనివాస్, టిల్లు , తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ చికెన్ పరిశ్రమ అరాచకాలపై చర్యలు తీసుకోవాలి

● జల,వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న జనం ● స్నేహ చికెన్ పరిశ్రమకోసం ప్రభుత్వ భూమి కబ్జా ● శంకర సముద్రం నుంచి యధేచ్ఛగా స్నేహ చికెన్ పరిశ్రమ కోసం జలదోపిడీ ● 16 నెలల క్రితమే ముగిసిన నీటి తరలింపు అగ్రిమెంట్ గడువు ● కలుషితమైన నీరు తాగి పలువురికి క్యాన్సర్, ఇతర రోగాలు ● ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ పరిశ్రమ ●

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ధ్వజం**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ.. భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం చేస్తూ... ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ పరిశ్రమను మూసివేయాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సంఘం ప్రతినిధులతో కలిసి మాట్లాడారు.మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో కొన్నేళ్ల క్రితమే స్నేహ చికెన్ ఫౌల్ట్రీ పరిశ్రమను స్థాపించారని,చిన్నగా ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు తన పరిధిని పెంచుకున్నదన్నారు.పెద్దమందడి మండలం వెల్టూరు శివారులోని 22/1 లో ప్రభుత్వ భూమిని స్నేహ చికెన్ పరిశ్రమ ఆక్రమించి, అక్కడ కొన్ని నిర్మాణాలు కూడా చేపట్టిందని గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదు మేరకు అధికారులు సర్వే నిర్వహించి.. రికార్డులు పరిశీలించిన తర్వాత వెల్టూరు శివారులోని సర్వే నెంబర్ 22/1లో 1.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో.. వివరణ ఇవ్వాలని స్నేహ చికెన్ కంపెనీ ఎండీ రాంరెడ్డికి తేది 28/2/2024 న నోటీసులు జారీ చేశారన్నారు.నోటీసులు జారీ చేసి 10 నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులను నిలదీయగా మళ్ళీ సర్వే నిర్వహించిన పెద్దమందడి రెవెన్యూ అధికారులు ఎలాంటి ఆక్రమణ జరగలేదని తేది 6/1/2025 న రిపోర్టు ఇవ్వటం చూస్తుంటే భారీగా ముడుపులు తీసుకుని పరిశ్రమకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు తేటతెల్లమైందన్నారు.స్నేహా చికెన్ కంపెనీ భీమా రెండో దశలో అంతర్భాగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున కంపెనీ, అలాగే అందులో ఉండే క్వార్టర్స్ గృహ అవసరాలకు తరలించుకునేందుకు అనుమతి తీసుకున్నదని, ఈ నీటి తరలింపు సంవత్సరంలో 0.01289 టీఎంసీలను మించకూడదనే నిబంధన ఉంది. 2018 సెప్టెంబర్ 25న అయిదు సంవత్సరాల కాలపరిమితికి అనుమతి తీసుకోగా 2023 సెప్టెంబర్ 25 నాటికి అగ్రిమెంట్ గడువు కూడా పూర్తయ్యిందన్నారు. ముగిసిన తర్వాత కూడా అధికారుల అండదండలతో స్నేహ కంపెనీ దౌర్జన్యంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు.తాగు, సాగునీటికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.గత ప్రజాప్రతినిధుల అండదండలతో స్నేహ ఫార్మ్స్ యాజమాన్యం రెచ్చిపోయిందని, పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తూ...స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి అడ్డాకుల మండలం బలీదుపల్లి చెరువులో కలిసి అక్కడి నుండి పెద్దవాగులో కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్పాడు డ్యామ్లోకి వెళ్తున్నాయన్నారు.రామన్పాడు డ్యామ్ నుంచి సరఫరా అయ్యే కలుషితమైన నీరు తాగి పలువురు క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడుతున్నారన్నారు.కావున ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ... ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీని మూసివేయాలని డిమాండ్ చేశారు.పరిశ్రమ స్థాపన కొసం అన్ని వర్గాల రైతుల భూములు తీసుకొన్న యాజమాన్యం, ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో మాత్రం ఒకే సామాజికవర్గానికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు.ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, దేవర శివ, రామన్ గౌడ్, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పికిల్‌బాల్ లీగ్‌లో ఢిల్లీ దిల్వాలేపై

# హైదరాబాద్ సూపర్‌స్టార్స్ విజయం



హైదరాబాద్,మేజర్న్యూస్ : ప్రపంచ పికిల్బాల్ లీగ్లో హైదరాబాద్ సూపర్స్టార్స్ 4-1 తేడాతో డిల్లీ దిల్వాలేపై తిరుగులేని విజయం సాధించింది.

ఎడ్వర్డ్ ఇరిజారీ పురుషుల సింగిల్స్లో మెరుపు ఆరంభాన్ని అందించారు. మాక్స్ ఫ్రీమాన్పై 24-9తో విజయం సాధించి వెనక్కి తిరిగి చూసుకోలేదు. మహిళల డబుల్స్లో సూపర్స్టార్స్ ఎదురుదెబ్బ కొట్టారు. ఇక్కడ కరోలినా ఓవ్జారెక్తో కలిసి లుడోవికా స్కియాకీ అరంగేట్రం చేసింది. హైదరాబాద్కు తక్కువ స్కోరింగ్ అయినా 14-7 విజయాన్ని సాధించింది. పురుషుల డబుల్స్ హోరాహోరీ పోరులో హైదరాబాద్ తన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఢిల్లీ నుంచి సెకండ్ హాఫ్లో పోరాటం ఉన్నప్పటికి, రాస్ విట్టేకర్, మాక్స్ ఫ్రీమాన్ 10-8తో కెంటా మియోషి, లియాండర్ లాజారోలను అధిగమించారు. లైన్లో టై కావడంతో.. మహిళల సింగిల్స్లో మదలీనా గ్రిగోరియు తన శక్తిని ఉపయోగించి అలెక్సా షల్ను 22-8తో ఓడించి, హైదరాబాద్కు విజయాన్ని అందించింది. మిక్స్డ్ డబుల్స్లో మరో గట్టి పోటీ కనిపించింది. డిల్లీ ప్రయత్నాలు చేసినప్పటికి హైదరాబాద్ 11-9తో తమ ఆధిపత్యాన్ని చూపిస్తూ విజయాన్ని సొంతం చేసుకుంది. లీగ్ నిర్ణయాత్మక దశ వైపు వెళుతుండగా అందరి దృష్టి రేపటి పోటీపైనే ఉంది. ముంబై పికిల్ పవర్ బెంగళూరు జవాన్లతో తలపడుతుంది. పూణే యునైటెడ్ డిల్లీ దిల్వాలేతో తలపడుతుంది. ఇది పికిల్బాల్ పోటీలో మరొక ఉత్కంఠభరితమైన రోజు అని చెప్పవచ్చు.

# అహింసే ఆయుధంగా బ్రిటీషర్లపై గాంధీజీ పోరాటం

## -సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ

అమీర్ పేట,మేజర్ న్యూస్: స్వాతంత్ర్య ఉద్యమంలో అహింసే ఆయుధంగా బ్రిటీషర్లపై గాంధీజి పోరాటం చేశారని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.గురువారం జరిగిన గాంధీ వర్ధంతి కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇతర కాంగ్రెస్ నేతలతో కలిసి హాజరయ్యారు.గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ సత్యం, అహింస ద్వారా శాంతియుతంగా బ్రిటీషర్లపై పోరాటం చేసిన మహనీయుడు గాంధీజీ అన్నారు.ఆయన సిద్ధాంతాలు నేటికి ప్రపంచ దేశాలు ఆదర్శంగా భావిస్తున్నాయన్నారు.అటువంటి స్వతంత్ర సమరయోధుడిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఆయన సిద్ధాంతాల వారసత్వాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కూకట్‌పల్లి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి, బాలానగర్ మండలాల జర్నలిస్టుల సంక్షేమం కోసం ఒక హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేయాలని కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నిర్ణయించడం జరిగింది. ఈ హౌసింగ్ సొసైటీ లో కూకట్ పల్లి, బాలానగర్ మండలాల ప్రాంతంలో పనిచేస్తున్న విలేకరుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. జర్నలిస్టులు దరఖాస్తు ఫారాలను కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరీం, సీనియర్ జర్నలిస్ట్ ఆర్కే దయాసాగర్ ల వద్ద నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. వచ్చే శుక్రవారం ఫిబ్రవరి 7 వ తేదీ లోపు దరఖాస్తులు అందజేయాలి. దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు, అక్రిడిటేషన్ కార్డు, లేదా సంస్థ ఇచ్చిన గుర్తింపు కార్డు తోపాటు రెండు ఫోటోలను జతచేసి అందజేయగలరు. దరఖాస్తు ఫారం కు వెయ్యి రూపాయలు, సభ్యత్వ నమోదుకు వెయ్యి రూపాయలు రుసుము ఉంటుంది.

## అపోలో ప్రొహెల్త్ హెల్తీ ప్రివిలేజ్ కార్డులను అందజేసిన ఆపోలో ఆసుపత్రి సి.ఈ.ఓ. డా. ఆర్.రెడ్డప్ప రెడ్డి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదర్గూడలోని అపోలో ఆసుపతిలో ఆపోలో ఆసుపత్రి ప్రాంతీయ సి.ఈ.ఓ. డా. రాచపల్లి రెడ్డప్పరెడ్డి,ఏ.ఓ.సుజాత,ఎం.డి. ఎస్. గిరీష్లతోకల్సి ఆపోలో ప్రొహెల్త్ హెల్తీ హైదరాబాద్-ప్రీ విలేజ్ కార్డ్‌ను ఆసుపత్రిలో నగరంలోని వివిధ సోసైటీల సహకారంతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ కోవిడ్ తర్వాత ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కొవిడ్ తర్వత ప్రధానంగా గుండె జబ్బులు,మూత్ర పించాలు,కాలేయం వంటివి ప్రభావితం అవుతాయన్నారు. ఈ కార్డ్ నగరంలో నివసిస్తున్న వివిధ వర్గాల ప్రజల సహకారంతో జారీ చేయబడిందని,ఇది ప్రధానంగా ఆపోలో ఆసుపత్రిలో నెల రోజులపాటు వివిధ వైద్య చికిత్సల ప్రయోజనం చాలా తగ్గుతుందని,భారీ ఖర్చులను తగ్గిస్తోందని, ఆసుపత్రి తక్కువ ధరకు వైద్య చికిత్సలు పొందేందుకు ఈ కార్డు ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ వైద్య సేవలు 24 గంటలు,వారంలో ఏడు రోజులు అందుబాటులో ఉంటుందని, ఈ కార్డు కింద పురుషులకు రూ.4వేలు,మహిళలకు రూ.4,200లతో పలు రకాల పరీక్షలను తక్కువ ధరకే చేయించుకోవచ్చన్నారు. ఆసుపత్రి ఏ.ఓ. సుజాత ప్రసంగిస్తూ అపోలో ఆసుపత్రి చైర్మన్ డా.ప్రతాప్‌రెడ్డి ఆరోగ్యాన్ని మరింత మందికి చేరువ చేయాలనే గొప్ప లక్ష్యంతో ఈ కార్డుద్వారా తక్కువ ధరకే పలు రకాల వైద్య సేవలు పొందేందుకే ఈ కార్డును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్డుద్వారా నగరంలోని ప్రధాన వ్యాపారులు,ఉద్యోగులు,నిరుపేదలకు వైద్య చికిత్సలు చేయించుకోడానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ సతీష్ జాజు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి,ఆసుపత్రికి చెందిన సంగీతారెడ్డి భావించి,ఆసుపత్రిలో చేసే ఖరీదైన పరీక్షలను ఈ కార్డుద్వారానే చేయవచ్చని,ఇంతకుముందు జూబ్లీహిల్స్‌లో ప్రారంభించామని, ప్రస్తుతం హైదర్గూడలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,ఆర్. ముఖేష్ చౌషన్, బ్యాంకు చైర్మన్ రమేష్‌కుమార్ బంగ్,లలిత్ బోహ్రా,సుబ్రత్ చౌదరి, జిగ్నేష్ దోషి, ఘన్‌శ్యామ్ పటేల్, దినేష్ గోసర్,నిత్యా పరీక్, మహేంద్ర సింఘ్వీ,బాబులాల బగ్రేచా,ప్రదీప్ సింఘ్వీ, అభయ్ చౌదరి, ఆల్కా చౌదరి, అభయ్ చౌదరి,మీన ముతా, తరుణ్ మెహతా, డా. కార్తీక్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రవీందర్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః సూర్య దిన పత్రిక నూతన సంవత్సరం క్యాలండర్‌ను షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఇన్‌స్పెక్టర్ నాగం రవీందర్ ప్రత్యేకంగా ఎస్.ఐ. లక్ష్మయ్యతోకల్సి తన ఛాంబర్‌లో లాంఛనంగా ఆవిష్కరించారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## మేయర్‌ను కోరిన వి. జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై ప్రణాళికతో ముందుకు సాగుతుందని శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ సంవత్సరపు జీహెచ్ఎంసి నిధులను అన్ని శాఖల సమన్వయంతో పనులు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకి జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . గురువారం ప్రవేశపెట్టిన గ్రేటర్ హైదరాబాద్ బడ్జెట్ సమావేశంలో నిధుల కేటాయింపుపై ప్రతి అంశంపై క్లుప్తంగా మాట్లాడి శేరిలింగంపల్లి అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని నగర మేయర్ వి. జగదీశ్వర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి, సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల సమస్యలపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ప్రజలు కష్టపడి సంపాదించిన స్థలంలో ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోతుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నాలాల అభివృద్ధి పనులు చేపట్టాలని, దశాబ్దాలు,టౌన్ ప్లానింగ్ సిబంది ప్రజలను ఎంతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఆర్బీ, సమైక్య మహిళ గ్రూప్ అభివృద్ధి కొరకు రూ. 17 కోట్లు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. రోడ్లు, బ్రిడ్జి, సీ.ఆర్.ఎం.పి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిధులు మంజూరు చేయాలని, నూతన స్ట్రీట్ లైట్లు ఏర్పాటు సంతోషకరమని, మరిన్ని స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, వాటి మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్కులను అభివృద్ధి చేయాలని, కేటాయించిన నిధులు సక్రమంగా అమలు చేసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అనేక పార్కులను అభివృద్ధి చేసి వాటి పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అనేక డివిజన్ కాలనీలలో ప్రజలు నూతన పోల్స్, స్ట్రీట్ లైట్లు, కేబుల్ నిర్మించాలని అడుగుతున్నారని, వెంటనే ఆ పనులు చేపట్టేలా చూడాలని, అధికారులు మాత్రం పోల్ ఉంటే లైట్లు లేవని, లైట్లు ఉంటే కేబుల్ లేదు అని చెప్పడం జరుగుతుందని, కనుక నిధులు సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో టాక్స్ అస్సెస్మెంట్ చేయడం ద్వారా జి.హెచ్.ఎం.సి కి నిధులు సమకూర్చుకునే అవకాశం ఉంటుందని, తద్వారా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, అయ్యప్ప సొసైటీ, సర్వే నెంబర్ 80, పాపి రెడ్డి కాలనీ ఇలా అనేక కాలనీ, బస్తి ప్రజలు అక్కడ నివాసం ఉండే ప్రజలకు మేలు చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని చర్యలు అధికారులు చేపట్టాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు.

# కాలనీలకు ముఖ ద్వారాలు ఎంతో అవసరం

## బిఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:ప్రతి కాలనీకి ముఖ ద్వారం ఎంతో అవసరమని, రోజు రోజుకు విస్తరిస్తున్న కాలనీలను గుర్తించడానికి ముఖ ద్వారాలు ఉపయోగపడుతున్నాయని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సౌభాగ్యనగర్, మహాలక్ష్మికాలనీ, బృందావన్‌మెడోస్ కాలనీలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్చ్‌లను కార్పోరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కిరణ్‌కుమార్, యాదయ్యగౌడ్, నందకిషోర్, విష్ణు, మహిళా నాయకురాలు విద్యారెడ్డి, ఆంజనేయులు, మురళి, అనిల్‌కుమార్, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, సుమన్, వెంకటేశ్వర్లు, ఆదిశేషులు, రామక్రిష్ణ, శేషు, సురేష్, శంకర్, పోలయ్య, జగన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.


# జాతిపితకు ఘనంగా నివాళులు

## అర్పించిన మంత్రులు, పీపీసీ మంత్రులు,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మంత్రుల నివాస ప్రాంగణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ , ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు భాను ప్రసాద్, కోదండరాం, ప్రభాకర్, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, దానం నాగేందర్, గణేష్,పీపీసీ ఛైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా మార్గంలో నడిచి, సత్యాన్ని ఆయుధంగా మార్చి దేశానికి స్వాతంత్ర్యం అందించిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఆయనకు తన హృదయపూర్వక నివాళులు తెలియచేస్తున్నాను అని అన్నారు. అహింస ఆయుధంగా, సత్యం, ధర్మం, సైన్యంగా స్వాతంత్ర పోరాటానికి దిక్సూచి మహాత్ముడు అని అన్నారు.

# బాలికలు, మహిళల ప్రైవేట్ వసతి గృహాలపై, పోలీసులు దృష్టి పెట్టాలి : లోక్ దళ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మితిమీరిన స్వేచ్ఛ నేటి యువతకు పెను ముప్పుగా మారుతోందని పోలీసు శాఖ దృష్టి పెట్టాలని భారత జాతీయ లోక్ దళ్ విజ్ఞప్తి చేసింది. పిల్లలు గ్రహించే లోపే వారి జీవితాలు శూన్యంగా మారి, ఆత్మహత్యలకు, నమ్మిన వారి చేతుల్లో మోసపో వడం, నేడు నిత్యకృత్య ఎత్యమయ్యాయని భారత జాతీయ లోక్ దళ్. పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. వుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు ఆందోళన వ్యక్తం చేసారు. హైదరాబాద్, చుట్టు పక్కల ఉన్న ప్రైవేటు బాలిక, మహిళల వసతిగృహాల నిర్వాహకుల ఉదాసినత, ఆదాయం పై ఉన్న మక్కువ కారణంగా గృహాల్లో, అక్కడి నిర్వాహకుల దనార్జన కారణంగా యువత లు పెడదారిన పడుతున్నారని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. గురువారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యోగాల నిమిత్తం, ఉన్నత చదువు ల కై గ్రామాలనుండి హైదరాబాద్ కోస్తున్న విద్యార్థులు, మహిళలు పెడదారి పడుతూ న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నగరంలోని అత్యధిక శాతం ప్రైవేటు వసతి గృహాల్లో నిర్వాహకుల ధనార్జన, కారణంగా అక్కడ ఉండే మహిళలు, యువతులపై పర్యవేక్షణ లేకుండా పోయిందన్నారు. దీంతో అర్ధ రాత్రుల వరకు పబ్బు, లాంగ్ టూర్ లేపేరుతో, ఫామ్ హౌస్ లల్లో గడపడం నగరం లోని యువతీ, యువకులకు సర్వసాధారణం అయ్యిందని వుల్లూరు ఆవేదన వ్యక్తం చేశారు. హిమాయత్ నగర్, అబిడ్స్, గాంధీ నగర్. అశోక్ నగర్, నల్లకుంట, దిల్ సుక్నగర్, నగరం లోని ఏఒక్క ప్రైవేటు వసతి గృహాల్లోసైతం పర్యవేక్షణ లోపించిందని వుల్లూరు అన్నారు. అర్థరాత్రుళ్ళునుండి తెల్లవారు జా ము వ కు గృహాలముందు యువకులు, మహిళలు టైమ్ వృథా చేస్తు పరిసర నివాసులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తు న్నారని వుల్లూరు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలల్లో ఉన్న ప్రైవేట్ వసతి గృహాల్లో లెక్కకు మించి యువతీ. యువకులు చదువులు ఉద్యోగం కోసం ఆశ్ర స్తు న్నారని, ఆర్భా టవు పోకడల్లో యువతులు మితి మీరిన స్వేచ్ఛ ను కోరుకుంటూ తమను తామే కోల్పోతున్నారని, ఈ విషయంలో పోలీసు శాఖ జోక్యం చేసుకోవాలని, జరగరాని అనర్థాలు జరగకుండా గస్తే తీవ్రతరం చేయాలని వుల్లూరు కోరారు. కోర్సులు ఇచ్చిన, స్వేచ్ఛ ను అధ్యధిక శాతం యువత దుర్వినియోగం చేస్తున్నారని గుర్తు చేసారు. కొన్ని వసతి గృహాలు ఆంక్షలు విధిస్తూ నిజాయితీగా ఉన్నా, అత్యధిక శాతం ప్రైవేటు వసతి గృహాలు చూసి, చూడనట్లుగా నటిస్తున్నాయని. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేకపోతే అవే వసతి గృహాలు రోడ్డున పడి యువత జీవితాల్లో చీకటి అలుముకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వుల్లూరు ఆవేదన వ్యక్తం చేశారు.

**నేటి ప్రపంచానికి గాంధేయమార్గం స్ఫూర్తిదాయకం, మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేద్దాం.- డా. సత్యం శ్రీరంగం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో విగ్రహానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు సత్యనారాయణ తో కలిసి టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, శ్రీకాంత్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మహాత్ముడి జీవితం ప్రతిఒక్కరికి మార్గదర్శకమని, జాతిపిత మహాత్మాగాంధీ పూజ్యనీయుడు అని అన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని అన్నారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు అన్నారు. తరతరాల బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలన నుంచి బానిసత్వం సంకెళ్లు తెంపి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహానుభావుడు అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యంకోసం గాంధీజీ చేసిన సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. యువత గాంధీ అడుగుజాడల్లో నడిచి దేశానికి సేవ చేయాలని కొనియాడారు. గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నిర్మించి ఆయన ఆయన ఆశయసాధనకు కృషి చేద్దామని అన్నారు. ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మన జాతిపిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది. అధికారంలోకి వచ్చి 420 రోజులు అయినా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆరోపించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు వాగ్దానం చేసిన 420 హామీలను నెరవేర్చనందుకు నిరసనగా రోడ్ నెంబర్ వన్ కేపీహెచ్బీ కాలనీ మహాత్మా గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పగడాల బాబూరావు లతో కలిసి మాధవరం రోజా దేవి రంగారావు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలలో ఆరుగారంటీలు 420 హామీలు వందరోజుల్లో చేస్తామని చెప్పి ప్రజలను ఓట్లు వేయించుకొని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఓటుతో ప్రజలు ప్రభుత్వానికి సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిపారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, ఎర్రబెల్లి సతీష్ రావు, వేముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# బర్కత్‌పుర శ్రీచైతన్యలో క్యాట్ ఒలింపియాడ్ విద్యార్థుల ప్రతిభ





హైదరాబాద్, మేజర్ న్యూస్: స్థానిక బర్కత్‌పురలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఇటీవల జరిగిన క్యాట్ ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షల్లో పలువురు విద్యార్థులు అత్యున్నత శ్రేణిలో తమ ప్రతిభ ప్రదర్శించి రాణించారు.వీరిలో 5 మంది విద్యార్షులు నగదు బహుమతులు గెల్చుకోగా 40 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఇంతటి ప్రతిభ కనబరిచిన వీరిని ఏజీఎం నూర్ మహమ్మద్ అలీ, ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, డిన్ శ్రీనివాస్, సి/ఎం ఇన్ చార్జి గాయత్రి, అభినందించారు.ఈ సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనలక్ష్మి మాట్లాడుతూ క్యాట్ ఫలితాలలో విశేష సంఖ్యలో విద్యార్థులు ప్రతిభ చాటడం ముదావహమని ఈ విజయ పరంపర ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేసింది : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అబద్ధవు మాటలతో బూటకవు హామీలతో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏ హామీలు నెరవేర్చిందని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఆల్విన్ కాలనీ డివిజన్లో 420 హామీలపై బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో 420 బూటకవు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధవు మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని తప్పుడు మాటలతో ప్రజలు నమ్మి ఓటేస్తే నటింట ముంచిన రేవంత్ రెడ్డి సర్కార్ కు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఓటు వేసి తప్పు చేశామన్న మనో భావన ప్రజలకు కలిగిందని రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ సర్కార్ కి, రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సీనియర్ నాయకులు రాములు గౌడ్, సాయి గౌడ్, సుబ్బరాజు, బాపూజీ రాజు, హరి, రమేష్ సాగర్, కర్ణాటక రాజు, మనీష్, రాజు, ఎండి మున్నీర్, అనిల్, రమేష్, శ్రీనివాస్, కృష్ణ, సాయి, రాంరజ్, సంతోష్, ఆకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మునికి ముద్దగౌని లక్ష్మీప్రసన్న నివాళులు


వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ విజయపురి కాలనీలోని గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రభోదించిన జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో నేటి యువత శాంతి సమాజం కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో విజయపురి కాలనీ ఫేస్ - 1 అధ్యక్షులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పర్వతరెడ్డి, కార్యదర్శి విష్ణువర్ధన్‌రావు, ప్రతినిధులు సాయిరామ్, వేముల మోహన్, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.





సీతాఫలమండి, మేజర్ న్యూస్: గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీజేపీ నాయకులు కీర్తి హర్షకిరణ్.

### భాగ్యనగర్ శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ సేవా పురస్కారాలు



కుత్బుల్లాపూర్, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జాతీయ సేవా పురస్కారాలు, గత 28 సంవత్సరాలుగా భాగ్యనగర్ శివాజీ సేవా సమితి అధ్యక్షులు నందనం దివాకర్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతోంది. కార్గిల్ యుద్ధ వీరులు, సంఘ సేవకులు, స్వచ్ఛంద సంస్థలు, స్వాతంత్ర్య సమరయోధులు, అయోధ్య కరసేవకులు, గవర్నర్, కేంద్ర మంత్రులు, ఎంపిలు వారి చేతుల మీదుగా పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 19న రంగారెడ్డినగర్, కుత్బుల్లాపూర్‌లో జరిగే ఈ కార్యక్రమంలో పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించే సంస్థలకు ఇవ్వాలని భాగ్యనగర్ శివాజీ సేవా సమితి నిర్ణయించింది. ధర్మ రక్షణకు పాటుపడే సంస్థల వారు ఈ నెంబర్‌లో 94909060980 సంప్రదించాలని ఈ పత్రిక సమావేశంలో నందనం దివాకర్ తెలిపారు.

## జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అహింస మార్గంలో భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన గొప్ప నాయకుడు జాతిపిత మహాత్మాగాంధీ అని తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ సీనియర్ నాయ కుడు మోనార్ భాగ్యా నంద్ రావు అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గుడా దర్గా వద్ద మహాత్మాగాంధీ 77 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఆయన గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భాగ్యానంద్ రావు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన మార్గంలో నడవాలని సూచించారు. మహాత్మాగాంధీ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు తోట నాగేష్,జోగు శ్రీనివాస్,ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, గౌలీకర్ దినేష్ కుమార్,బుద్ధినర్సింగ రావు, సుధాకర్,బాల్ రెడ్డి, నాగ రాజు రాందాస్, బాల స్వామి,నవాబ్, ఉస్మాన్, కాశీనాథ్, కాశప్ప తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేటర్ నిరసన



హయత్ నగర్, మేజర్ న్యూస్: జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం సందర్భంగా గురువారం మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి, మేయర్ కి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని, కాలనీలలో అనేక సమస్యలు నెలకొన్నాయని, ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని ఆగ్రహించారు ఆగ్రహించారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### టి.ఎన్.జి.ఓ.జిల్లా కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో గురువారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేకంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు కె.ఆర్.రాజ్‌కుమార్,జె.బాల్‌రాజ్,కె.శ్రీనివాస్, సభ్యులు శ్రీధర్‌నాయుడు,ప్రభాకర్,సత్యనారాయణ, జాఫర పి.ఆర్.ఓ.మహ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింసా మార్గం అన్ని సమస్యలకు సమాధానం అని ఆయన చెప్పారు. ఉద్యోగులు ఆందోళనకు గురికావద్దని,కేంద్ర సంఘం నాయకులతోకల్సి ప్రభుత్వం అతి త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన చెప్పారు.

# ఎస్జీటీ స్పోర్ట్స్ కోటా పోస్టులలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలి

## అర్హత పొందిన అభ్యర్థులకు న్యాయం చేయాలి: ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : డీఎస్సీ 2024 ఎస్జీటీ స్పోర్ట్స్ కోటా పోస్టులలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని, స్పోర్ట్స్ కోటా లో అర్హత పొందిన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ,అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో, గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వద్ద ఉన్న తెలంగాణ స్పోర్ట్సుఅథారిటీ కార్యాలయం ముందు అభ్యర్థులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగ నియామకాలకు శ్రీకారం చుట్టిందని, ముఖ్యంగా ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను పూర్తి చేశామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ రికట్మెంట్ లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రధానంగా స్పోర్ట్స్ కోటా ఎస్జి పోస్టుల నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఎదుర్కొంటునట్లు వెల్లడించారు. జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులకు డీఎస్సీ స్పోర్ట్స్ కోటా రికట్మెంట్లో ఉద్యోగాలు రాకపోవడంతో కొందరు అభ్యర్థులు కోర్టులను ఆశ్రయించారని, న్యాయ స్థానాలు ఈ ఆరోపణలపై డీఎస్సీ బోర్డును ప్రశ్నించడంతో పాటు ప్రభుత్వం వెంటనే వీటిపై నిగ్గు తేల్చాలని ఆదేశాలిచ్చినా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. దీంతో స్పోర్ట్స్ కోటా రికట్మెంట్పై రీవెరిఫికేషన్ చేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారని, స్పోర్ట్స్ కోటా ఎస్జీటీ టీచర్ పోస్టుల నియామకాలను రీవెరిఫికేషన్ చేయాలంటూ ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేశారన్నారు. దీని కోసం స్పోర్ట్స్ అథారిటీ సిబ్బందితో పాటు వ్యాయామ విద్య ఉపాధ్యాయుల, అలాగే స్కూల్ ఎడ్యుకేషన్ సిబ్బందితో కమిటీలను ఏర్పాటు చేసి జీవో 74 ప్రకారం స్పోర్ట్స్ సర్టిఫికెట్ మెరిట్ ఆధారంగా జిల్లాల వారీగా ఎంపికైన వారి లిస్టును తయారు చేశారు. ఈ లిస్టు ఆధారంగా గత నెల 19 నుంచి మూడు రోజులపాటు 393 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను రీవెరిఫికేషన్ పూర్తి చేశారు. ఈ ప్రక్రియ పూర్తయి నెలరోజులు కావస్తున్నా ఇప్పటికీ మెరిట్ లిస్ట్ బయటికి రాలేదని,స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది ఆ లిస్టును వారి దగ్గర పెట్టుకున్నారన్నారు. గతంలో స్పోర్ట్స్ కోటా నియామకాల్లో జరిగిన అక్రమాలను కవర్ చేసుకునేందుకు ఎత్తుగడలో భాగంగానే ఈ లిస్టు, కేవలం వారం రోజుల్లో పూర్తి చేయాల్సిన పనిని 70రోజులు గడుస్తున్నా పూర్తి చేయకపోవడం విమర్శలు ఉన్నాయన్నారు. డీఎస్సీ రికట్మెంట్లో స్పోర్ట్స్ కోటా ఎస్జీటీ పోస్టుల నియామకాలను చేపట్టగానే డీఎస్సీలోని క్రీడా విభాగాలను చూసే అధికారులు.. అలాగే స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది కుమ్మక్కై అనర్హులకు ఉద్యోగాలిచ్చేందుకు పావులు కలిపారన్నారు. దీంతో అర్హులకు కాకుండా డబ్బులు ఇచ్చిన వారికి ఉద్యోగాలు వొచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నారని వారు ఆరోపించారు. జాతీయస్థాయి పోటీలో పాల్గొన్న అభ్యర్థులు మాత్రమే ఫామ్ 2 సమర్పించాల్సి ఉండగా రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొన్న వారితో కూడా ఫామ్ 2ను సమర్పించిన వారికి ఉద్యోగాలు వొచ్చేలా.. కొందరు అధికారులు ,ఉద్యోగులు అక్రమాలకు పాల్పడి లక్షలాది రూపాయలు పంచుకున్నారాన్న విమర్శలు వస్తున్నాయన్నారు. . స్పోర్ట్స్ అథారిటీ ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ సీఎం కప్ స్పోర్ట్స్ హడావిడి సాకుగా చూపిస్తూ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన రీ వెరిఫికేషన్ ప్రక్రియను కాలయాపన చేస్తూ అంతా పక్కన పడేసి సీఎం కప్పు విజయవంతం చేయడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఉన్నతాధికారులకు సరైన సమాచారం ఇవ్వకుండా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను అంతా పక్కకు పడేశారని, స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు నిర్లక్ష్యం వల్ల తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందిన వాళ్ళు ఉద్యోగాలు చేస్తుంటే నిజమైన జాతీయస్థాయి క్రీడాకారులు ఉద్యోగాలు లేక కోటి ఆశలతో నిరీక్షిస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని స్పోర్ట్స్ కోటా రికట్మెంట్ లో జరిగిన అక్రమాలను వెలికితీసి అర్హులకు ఉద్యోగాలివ్వకుండా డబ్బులు దండుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తప్పుడు సర్టిఫికెట్లు సమర్పించి ఉద్యోగం పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మధు, పి. శివ కుమార్.. కార్యవర్గ సభ్యులు కళ్యాణ్, అనీల్ కుమార్, హేమంత్ కుమార్, అరుణ్... అభ్యర్థులు రాజేష్, హరికృష్ణ, వెంకటేష్, స్వామి, అనిరుధ్, కిరణ్, ప్రదీప్, నరహరి,విజయ్, ఉమ, జరీనా, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024 బంపర్ డ్రా విజేతలకు బంగారు నాణాలు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలోని ప్రముఖ వంట నూనెల బ్రాండ్ అయిన ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కోసం గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ బంపర్ డ్రా విజేతలను ప్రకటించింది. ప్రతి రాష్ట్రం నుండి ఒక అదృష్ట విజేత 50 గ్రాముల బంగారు నాణెం అందుకున్నారు. అలాగే ప్రతి రాష్ట్రం నుండి ఇద్దరు విజేతలకు 10 గ్రాముల బంగారు నాణెం లభిస్తోంది. బ్రాండ్ నిర్వహించే స్వచ్ఛత మరియు నాణ్యతా ప్రమాణాలను వీక్షించడానికి ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ ఫ్యాక్టరీని సందర్శించిన ప్రముఖ నటుడు తనికెళ్ళ భరణి, ఇటీవలి ఫ్రీడమ్ కోర్ట్రూమ్ క్యాంపెయిన్‌లో న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఆయనే అదృష్టవంతులైన విజేతలకు తెలంగాణ నుండి 50 గ్రాములు సంగమేశ్వర్ 10 గ్రాములు ప్రవీణ్ లకు ఆంధ్రప్రదేశ్ నుండి 50 గ్రాములు సతీష్ కుమార్ రెడ్డి,10 గ్రాములు అర్జున్ రావు లకు బంగారు నాణాలను అందజేశారు.పండుగ సీజన్లో కస్టమర్లతో సన్నిహితంగా ఉండటానికి గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024 అనే ప్రమోషనల్ స్కీమ్ను ప్రారంభించారు. ఇది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా మరియు ఛత్తీస్గఢ్ రాష్ట్రాలను కవర్ చేసింది. ఈ ప్రాంతాలలో 100 మంది వినియోగదారులు రోజుకు 1 గ్రాము బంగారం గెలుచుకున్నారు మరియు బంపర్ డ్రాలో పాల్గొనే అవకాశాన్ని కూడా పొందారు. 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024'లో పాల్గొనడానికి వినియోగదారులు ఈ మార్కెట్లలో రెండు 1-లీటర్ ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ పౌచ్లను కొనుగోలు చేయాల్సి వచ్చింది.ఈ పథకానికి అన్ని రాష్ట్రాల నుండి అద్భుతమైన స్పందన లభించింది. ఈ పథకంలో భాగంగా ఐదుగురు అదృష్టవంతులైన విజేతలు (ప్రతి రాష్ట్రం నుండి ఒకరు ) 50 గ్రాముల బంగారు నాణెంను, 10 మంది విజేతలు (ప్రతి రాష్ట్రం నుండి ఇద్దరు ) 10 గ్రాముల బంగారు నాణెంను అందుకుంటారు. రాష్ట్రాల అంతటా మొత్తం 5500 మంది అదృష్టవంతులైన విజేతలు ఒక గ్రాము బంగారు నాణెంను అందుకున్నారు. విజేతల జాబితాను వెబ్సైట్లో కూడా ప్రచురించారు. 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024' యొక్క సాంకేతిక భాగస్వామి గా పైన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహరించింది. వారు భారతదేశంలో పాయింట్-ఆఫ్-సేల్ మరియు చెల్లింపు పరిష్కారాల యొక్క ప్రదాతగా ఆధిపత్యం చూపుతున్నారు, వ్యాపార పర్యావరణ వ్యవస్థ అంతటా విస్తృతంగా విస్తరించారు.జెమిని ఎడిబుల్స్,ఈ సందర్భంగా ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వద్ద , మేము నాణ్యమైన మరియు సురక్షితమైన ఉత్పత్తులను అందించడం కంటే ఎక్కువగా , కార్యకలాపాలు నిర్వహించే భౌగోళిక ప్రాంతాలలో గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024 వంటి ప్రత్యేకమైన ప్రమోషనల్ పథకాల ద్వారా మా వినియోగదారులకు మరింత ఆనందం కలిగించాలనే ప్రయత్నాలు ఎల్లప్పుడూ చేస్తూనే ఉంటాము. ఈ ఆఫర్ ప్రజలలో ఆనందాన్ని వ్యాపింపజేసింది. ఈ పథకం సమయంలో విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన వ్యక్తులు బహుమతులు అందుకున్నందుకు మేము సంతోషంగా ఉన్నాము. అదృష్టవంతులైన విజేతలందరినీ మేము అభినందిస్తున్నాము మరియు పథకంలో పాల్గొని దీనిని గొప్ప విజయాన్ని అందించిన కస్టమర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. అలాగే , ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ మార్కెటింగ్ జీఎం చేతన్ పింపాల్ఖుటే మాట్లాడుతూ, పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా గుండె ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే నూనెలను అందించడం ద్వారా ఆరోగ్యకరమైన వంట అలవాట్లను ప్రేరేపించడమే మా లక్ష్యం. ఈ పండుగ సీజన్కు ఉత్సాహాన్ని జోడించడానికి మరియు మా అభిమానులకు బహుమతులు అందించటానికి , మేము గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024ను పరిచయం చేసాము. ఈ పరిమిత కాల ప్రమోషన్ ద్వారా కస్టమర్లు ప్రతిరోజూ బంగారు నాణెం గెలుచుకునే అవకాశం లభిస్తుంది, అదే సమయంలో ఈ సీజన్లో ఫ్రీడమ్ హెల్తీ వంట నూనెల యొక్క ఆరోగ్య ప్రయోజనాలను సైతం ఆస్వాదిస్తారు. ఈ పథకంలో పాల్గొని దీనిని విజయవంతం చేసిన అదృష్టవంతులైన విజేతలను నేను అభినందిస్తున్నాను మరియు ఈ పథకంలో పాల్గొని దీనిని విజయవంతం చేసిన కస్టమర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.. అని అన్నారు.

# మార్పును అందిపుచ్చుకోండి

## వ్యవస్థాపకులు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులకు ప్రొఫెసర్ కరుణాకర్ సూచన



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : పరిశ్రమ 5.0 దిశగా పయనిస్తున్న ఈ తరుణంలో వ్యాపార ప్రక్రియల డిజిటలైజేషన్ అపారమైన మార్పులకు గురైందని,ఆ మార్పును అందిపుచ్చుకుని విజయ తీరాలను చేరుకోవాలని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) సెంటర్ ఫర్ కేస్ స్టడీ డైరెక్టర్ ప్రొఫెసర్ కరుణాకర్.బి సూచించారు. జీఎస్బీలోని మార్కెటింగ్ విభాగం ఆధ్వర్యంలో వ్యాపార వృద్ధి కోసం సామాజిక-వాణిజ్యంలో కత్రిమ మేధస్సును ప్రభావంతంగా వినియోగించడం అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమం (ఎండీపీ)ని గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు,మెషీన్ లెర్నింగ్ సహా ఆటోమేషన్, రోబోటిక్స్ సాంప్రదాయ వ్యాపార నమూనాలను సమూలంగా మారుస్తున్నాయన్నా రు. ఆయా అంశాలపై మంచి అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వ్యవస్థాపకులు, వ్యాపార నాయకులు, మార్కెటర్లు, మేనేజర్లు, ముఖ్యంగా చిన్న, మధ్య తరహా, అనధికారిక రంగాలలో పనిచేస్తున్న వారితో సహా విభిన్న వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చేలా ఈ యాజమాన్య వికాస కార్యక్రమాన్ని రూపొందించారు.ఏఐ వారి సామాజిక-వాణిజ్య వ్యూహాలను ఎలా విప్లవాత్మకంగా మార్చగలదో, సంబంధిత సంస్థలలో స్థిరమైన వృద్ధిని వారు ఎలా సాధించగలరో ఈ కార్యక్రమంలో వివరిస్తారు. వ్యాపార కార్యకలాపాలను వృద్ధి చేయడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగనున్నది. ఇందులో పాల్గొన్న వారికి ఆయా అంశాలపై విస్తృత అవగాహన ఏర్పరచడమే గాక, ఇతర సంస్థల ప్రతినిధులతో పరిచయాలు పెంచుకోవడానికి కూడా ఉపకరిస్తోంది. ఈ ప్రారంభోత్సవంలో ఎండీపీ నిర్వాహకుడు ప్రొఫెసర్ యు.దేవీప్రసాద్, మార్కెటింగ్ చైర్ డాక్టర్ దేవిక రాణి శర్మ,పలువురు అధ్యాపకులు, దాదాపు 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.


# గాంధీ సూచించిన శాంతి మార్గమే దేశ రాజకీయాలకు దిక్సూచి




ఎర్రగడ్డ..మేజర్న్యూస్... నిజాయతీ,అహింసా మార్గంలో గాంధీజీ చేసిన పోరాటాలు భారత దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచాయని ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నేతలు గుర్తు చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి రోజును పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకుల గురువారం గాంధీ విగ్రహానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అహింసా మార్గంలో పోరాటం సాగించి దేశానికి స్వాతంత్రం సాధించడంలో ముఖ్యభూమిక పోషించిన మహానాయకుడు గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి మోసిన్ ఖురేషి , సీనియర్ నాయకులు ఎర్రకృష్ణ కుమార్, యండీ సర్దార్, యండీ జాహంగీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్ని అయినా చేదించవచ్చు అని నిరూపించి ఆంగ్లేల చేర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరట వరవడిని నేర్పించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కూకట్ పల్లి నియోజకవర్గం పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ –1 మహాత్మా గాంధీ విగ్రహమునకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృాఎషి చేయాలని సూచించారు. మహాత్ముని మార్గం యువకులకు ఆదర్శనీయమని అహింసా మార్గంలో పరదేశిలను పాలన నుంచి ముక్తి కలిగించిన మహనీయుడు అని అన్నారు. సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛను అందించిన వ్యక్తి మన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు . ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. **–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)**



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణా రావు క్యాంపు కార్యాలయంలో గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం కు చెందిన 27 మందికి సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా 13,52,000 /– రూపాయల చెక్కులను అందజేశారు



తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, లక్ష్మయ్య, పుష్ప రెడ్డి ,కుక్కల రమేష్, మగ్దుమ్, నయీమ్, భరత్ , కిట్టు, పర్వేజ్, మోసిన్, రాహుల్ సింగ్ ,వరహాల స్వామి ,రజిత , జోజమ్మ తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ రూల్స్ పాటించటంతోనే ప్రమాదాల నివారణ

### ఇన్ స్పెక్టర్ ఎన్.కరుణ కుమార్




చార్మినార్, మేజర్ న్యూస్: ట్రాఫిక్ రూల్స్ పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని బహదూర్ పురా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్.కరుణ కుమార్ తెలిపారు. రోడ్ సెఫ్టీ వారోత్సవాల సందర్భంగా గురువారంనాడు బహదూర్ పురాలోని చందులాల్ బరాదరిలోనున్న హిదాయ స్కూల్లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనీఫ్ ఖాన్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్.కరుణ కుమార్ మాట్లాడుతూ,,,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడంవల్లే రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# బెల్ట్ షాప్‌లపై దాడులు

హయత్ నగర్, మేజర్ న్యూస్ః డివిజన్ పరిధిలోని పలు బెల్ట్ షాప్‌లపై పోలీసులు దాడులు చేశారు. ఎస్సై నెహ్రూ తెలిపిన వివరాల ప్రకారం... డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్‌లు కొనసాగుతున్నాయన్న ఫిర్యాదుతో హయత్ నగర్ సీఐ ఆదేశాల మేరకు గురువారం దాడులు నిర్వహిం చామన్నారు. ఈ దాడుల్లో సుమారు రూ.50 విలువ చేసే మద్యం పట్టుకుని, నలుగురిపై కేసు నమోదు చేశామన్నారు. వారిని హయత్ నగర్ తహసీల్దార్ వద్ద బైడోవర్ చేసినట్లు చెప్పారు. దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి కాంగ్రెస్ నేతల ఘన నివాళి



చార్మినార్, మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురష్కరించుకొని ఆయనకు బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ నేతలు నివాళ్లులర్పించారు. బహదూర్పురా నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి పులిపాటి కుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా పులిపాటి రాజేశ్ కుమార్ మాట్లాడుతూ... మహాత్మాగాంధీ చూపిన అహింస బాటలో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులూ జి. కన్నయ్య లాల్, అబేద్ అలీ, భాను చందర్ యాదవ్, హమీద్ ఉద్దీన్, నసీర్, ప్రవీణ్, బారి ఖాన్, బిలాల్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో పౌర హక్కుల అవగాహన సదస్సు




హైదరాబాద్ మేజర్ న్యూస్ ::ఐఎస్ సదన్ డివిజన్ లోని సింగరేణి కాలనీ లోని కమ్యూనిటీ హాల్లో గురువారం పౌర హక్కుల అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. సైదాబాద్ ఎమ్మార్వో జయశ్రీ స్థానిక నాయకులు ప్రజలకు వారి వారి పౌర హక్కుల గురించి వివరించడం జరిగింది.సైదాబాద్ మండల్ ప్రజల నుండి నూతన రేషన్ కార్డ్,పింఛని మరియు ఇతర అంశాలపై దరఖాస్తులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహమ్మద్ యూనస్ సైదాబాద్ ఎస్సై నవీన్ సివిల్ సప్లై ఆఫీసర్ మరియు నేనావత్ శంకర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు దాసు సిపిఐ పార్టీ డివిజన్ సెక్రటరీ షైక్ మహమూద్ స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది

## జాతిపిత మహాత్మగాంధీకి ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహాత్మ గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలోని గాంధీ పార్క్ లో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ డివిజన్ ల అధ్యక్షులు సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, ఉమేష్ సింగ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్ సానాది శంకర్,ఫరీద్, ఫారుక్,సురేష్ సింగ్, అగమయ్య, బాల్ రాజ్ యాదవ్,కుట్టి శ్రీనివాస్ యాదవ్,సత్యమూర్తి, బ్రమయ్య, పిట్టల నాగరాజు, ప్రభా,ఆశా,ఆర్వ రాజు, సిరిగిరి రాజు,లాస్య చెన్నారెడ్డి, కన్నా, ఇస్తారి,రాజు,తదితరులు పాల్గొన్నారు

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఆర్గనైజింగ్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీగా గద్దె రత్నకుమారి






హయత్ నగర్, మేజర్ న్యూస్ః రంగారెడ్డి జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఆర్గనైజర్గా జనరల్ సెక్రటరీగా గద్దె రత్నకుమారి నియామకమయ్యారు. ఆమె తన చిన్ననాటి నుంచి ఇతరులకు సాయం చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియా శీలకంగా పని చేసి మహిళా విభాగంలో రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చుకున్నారు. మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పని చేసి ఆమెకు అప్పగించి బాధ్యతలను నెరవేర్చారు. రత్నకుమారి సేవలను గుర్తించి జిల్లా జనరల్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమెకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి వెల్ఫేర్ గౌరవాన్ని నిలబెడుతానన్నారు. తనకు పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు మాధవాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నపూర్ణకి, రాణికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# యథేచ్చగా అక్రమ నిర్మాణాలు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్యానగర్ ప్రధాన రహదారి యథేచ్చగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఆయా నిర్మాణాలు అక్రమంగా కొనసాగుతున్నాయని స్థానికులు అడుగగా, తమకు జీహెచ్ఎంసీ అధికారులు తెలుసని చెబుతూ, అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అక్రమంగా షెడ్ల నిర్మాణం చేపడుతూ నిందనలు తుంగలో తొక్కుతున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇలాంటి అక్రమార్కులపై ఉన్నతాధికారులు ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేస్తున్నారు.



# విద్యార్థుల భద్రత పట్టించుకోని శ్రీచైతన్య విద్యా సంస్థ




హైదరాబాద్, మేజర్‌న్యూస్: పేరుమోసిన విద్యా సంస్థలలో శ్రీచైతన్య విద్యా సంస్థ ఒకటిగా పేరుగాంచింది. అలాంటి విద్యా సంస్థలో విద్యార్థుల భద్రత కరువైందని చెప్పడానికి ఒకింత అవమానకరంగా ఉంది. ఇలాంటి విద్యా సంస్థలో విద్యార్థుల చదువులకు ఫీజులు లక్షల్లో వసూలు చేస్తూ నాణ్యమైన చదువునందిస్తున్నామని ఈ కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రతినిత్యం చెప్పుకోవడంలో కొదువలేదు. అలాంటిది విద్యార్థుల భద్రతను మాత్రం గాలికొదిలేసి ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తు న్నారు. వివరాలు పరిశీలిస్తే గురు వారం మాధాపూర్ శ్రీచైతన్య ఇంటర్ విద్యార్థులను శ్రీచైతన్య స్కూల్ బస్సులో బయటకు తీసుకెళ్లే సందర్భంలో హైటెక్ సిటీ సిగ్నల్ వద్ద స్కూల్ బస్ ( బస్ నెంబర్: టిఎస్ 08 యుఎల్ 7532)కు అద్దాలు లేని కిటికీని చూసి ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. అలా అద్దాలు లేని కిటికీ పక్కన కూర్చున్న విద్యార్థులు ప్రమాదవశాత్తు జారిపడిపోతే జరిగే నష్టానికి బాధ్యులెవరని ప్రశ్నించారు. కనీసం ప్రతి రోజు వాహనాల ఫిట్‌నెస్‌ను చెక్ చేసుకోకుండానే విద్యార్థులను అలాంటి




బస్సులలో రాకపోకలు సాగించడం జరుగు తున్నా కూడా ఆర్టీఓ అధికారులు కనీసం ఏరోజూ పట్టించు కోకపో వడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అలాంటి వాహనాలను గుర్తించి చర్యలు చేపట్టి విద్యార్థు లకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతు న్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు కూడా ఏకాడికి ఫీజులు వసూలు చేయడంలోనే దృష్టి సారిస్తున్నారే తప్ప విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు, వారి భద్రతకు తగిన చర్యలు తీసుకోవడ ంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాపోతు న్నారు. ఫిట్‌నెస్ లేని వాహనాలను నడుపుతున్నందుకు స్కూల్ బస్ డ్రైవర్లపైన కూడా చర్యలు తీసుకోవాలని, ఇకనైనా వాహనాల విషయంలో మేనేజ్‌మెంట్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్కూల్ మేనేజ్‌మెంట్‌కు, అధికారులకు ప్రజలు సూచిస్తున్నారు.

## నగర సిపి. కార్యాలయంలో నాలుగు రోజుల సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపి. సివి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఐ.సి.సి.సి. భవనంలో సి.పి.ఆర్.(హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య)పై నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నగర పోలీస్ కమీషనర్,డి.జి. సి.వి. ఆనంద్ విచ్చేసి,లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.వి. ఆనంద్ మాట్లాడుతూ సి.పి.ఆర్. శిక్షణ కార్యక్రమాన్ని మెహిదీపట్నం రింగ్‌రోడ్డు క్రిస్టల్ గార్డెన్‌లోని మైత్రి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. మొదటి విడత శిక్షణ శిబిరంలో 1409 మంది పోలీసు సిబ్బందికి ఆసుపత్రి సిబ్బంది ప్రత్యేకంగా సి.పి.ఆర్.పై ప్రత్యేక శిక్షణను అందించారు. రెండో రోజు రెండో విడతన మొత్తం 1248 మంది నగర పోలీసు కమీషరేట్ అధికారులు, సిబ్బందికి,,వీరిని 15 బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసి,ఓక్కో బ్యాచ్‌కి 90 నిమిషాలపాటు శిక్షణ ఇస్తారన్నారు. ఇది పోలీసు కుటుంబాలతోపాటు సామాన్య ప్రజానికాకి కూడా, ఉపయోగపడే ముఖ్యమైన కార్యక్రమం అని ఆయన చెప్పారు. కార్డియాక్ కారణంగా శరీరంలో ఆగిపోయిన రక్తం,ఆక్సిజన్ సరఫరాను సి.పి.ఆర్. పునరుద్ధరించడం తర్వాత గుండె మళ్ళి కొట్టుకోవం ప్రారంభం అవుతుందన్నారు. మూర్ఛపోయిన వ్యక్తి మళ్ళి కోలుకుంటాడని,సి.పి.ఆర్. చర్యవల్ల గుండె నుంచి ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని మెదడుతో సహా అన్ని అవయవాలకు వెళ్ళేలా చేస్తుందని,ఈ చర్య మెదడు మరణాన్ని నివారిస్తుందని,సి.పి.ఆర్. ప్రారంభించడంలో ఏదైనా ఆలస్యం జరిగితే మెదడుకు కోలుకోలేని విధంగా నష్టం జరుగుతుందని,అందువల్ల స్పృహ కోల్పోయిన వ్యక్తికి సి.పి.ఆర్. వెంటనే ప్రారంభించాలన్నారు. సి.పి.ఆర్.ని ప్రారంభించడానికి వెనుకాడవద్దు, అత్యవసర పరిస్థితుల్లో,ప్రతి సెకను గణించబడు తుందని,సి.పి.ఆర్. ప్రారంభాన్ని ఆలస్యం చేయడం ప్రాణాపాయం కావచ్చు,మీరు సి.పి.ఆర్. చేస్తున్నప్పుడు, అత్యవసర వైద్య సహాయంకోసం కాల్ చేయడం మర్చిపోవద్దుఅని ఆయన తెలిపారు. ఒక సర్వే ప్రకారం మన భారతీయ జనాభాలో 98శాతం మంది ఇంకా హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య విధానాల్లో శిక్షణ పొందలేదని,అత్యవసర పరిస్థితుల్లో, ప్రాణాలను కాపాడేందుకు ఇది చాలా కీలకమైన ప్రాథమిక పద్ధతి అన్నారు. అమెరికా, జపాన్,సింగపూర్,యూరోపియన్ దేశాలువంటి ఇతర దేశాలు తమ విద్యా విధానంలో ప్రత్యేకంగా సి.పి.ఆర్.ను బోధించడాన్ని తప్పనిసరి చేసిందన్నారు. సి.పి.ఆర్.పై అవగాహన లేకపోవడంతో ప్రపంచ వ్యాప్తంగా గుండె ఆగిపోవడంవల్ల రోజుకు 1.15 లక్షల మంది చనిపోతున్నారని,ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఏటా సుమారు 5.8కోట్ల మంది గుండెపోటోతో మరణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సి.పి.ఆర్. గురించి ప్రతి ఒక్కరిలో తగిన అవగాహనను తీసుకురావడం ఎంతో అవసరమన్నారు. తాను గతంలో సి.ఐ.ఎస్.ఎఫ్.లో పని చేసినప్పుడు ప్రతి ఒక్కరికి సి.పి.ఆర్.పై ట్రైనింగ్ ఇచ్చినామని,కావున హైదరాబాద్‌లోని 16,000 మంది పోలీసు అధికారులు,సిబ్బందికి అందరికి హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్యపై ట్రైనింగ్ ఇవ్వాలని ఆసుపత్రి వారిని కోరడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సి.ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి,సి.టి.సి. ప్రిన్సిపల్ అనూప్ జైకుమార్,మైత్రి ఆసుపత్రి తర పున ఎం.డి. అఖిల్ అహ్మద్, పి.ఆర్.ఓ. డా. మహ్మద్ ముబీన్ హుస్సేన్,డా. మహ్మద్ సాదిక్ ఆజం,కార్డియాలజిస్ట్, డా. ఫైసల్ అహ్మద్, డా. జోహా డి.ఎం.ఓ., నజీరుద్దీన్ అహ్మద్, అసిస్టెంట్ మేనేజర్,ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే స్టీల్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలి : ఆకుల సతీష్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ డివిజన్లో పైప్లైన్ రోడ్ నందు 13 ఫీట్ల రోడ్డు బ్రిడ్జ్ ఉండడంవల్ల గత 20 సంవత్సరాలుగా విపరీతమైన జనాభా షాపూర్ నగర్ నుంచి సుచిత్ర వెళ్లే వాహనాలతో ఉదయం సాయంత్రం ప్రజలు నరకం అనుభవిస్తున్నారని తక్షణమే స్టీల్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. స్థానిక టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద రెండుసార్లు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి కూడా పూర్తి చేయకుండా ఎన్నికల ముందు 2022 సంవత్సరంలో జిఓ నెంబర్ 892, ఎస్ఆర్డిపీ ప్రాజెక్టు కింద 56 కోట్లు మంజూరైనా నాలుగు లైన్ల స్టీల్ బ్రిడ్జి పనులు మొదలు పెడుతున్నామని గొప్పలు చెప్పుకొని ఇప్పటివరకు కనీసం పనులు మొదలు పెట్టని ఎమ్మెల్యే, జిహెచ్ఎంసి వైఖరికి నిరసనగా గురువారం పైప్ లైన్ రోడ్ లో నిరసన కార్యక్రమం చేయడమే చేపట్టారు. కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ కి తక్షణమే పనులు ప్రారంభించాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల జయశంకర్, ఆకుల సతీష్ లు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో రెండు కోట్లతో బ్రిడ్జి అనే హడావిడి చేసి 2022లో 56 కోట్లతో నాలుగు లైన్ల స్టీల్ బిట్స్ అని గొప్పలు చెప్పుకున్న కుత్బుల్లాపూర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద ఇప్పటివరకు స్టీల్ బ్రిడ్జి కాదు కదా తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని ఏద్దేవా చేశారు. ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకొని ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే నైనా అని గొప్పలు చెప్పుకునే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ఇప్పటికైనా ప్రజల క్షమాపణలు చెప్పాలన్నారు. తక్షణమే స్టీల్ బ్రిడ్జి



పనుల కోసం టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని, లేనియెడల ఎమ్మెల్యే ఇంటిని, జిహెచ్ఎంసి కార్యాలయాన్ని వచ్చే నెలలో ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ కలిసి వినతిపత్రం ఇవ్వడమే కాకుండా ఎస్ ఆర్ డి పి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో డిప్యూటీ కమిషనర్ మాట్లాడి అతి త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా కుత్బుల్లాపూర్ ప్రజలు అబద్దాలతో ప్రజలను మోసం చేసి ప్రజల సమస్యలు పట్టించుకోని టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానందకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులి బలరాం, ఋషి పాండే, శ్యామ్ కిరణ్, నరేందర్, చందు, మనీష్, అరుణ్ రావు ఈశ్వర్ రెడ్డి, తిలక్, సరోజ్, పాండు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రజలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించొద్దని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.అమీర్ పేట, బేగంపేట డివిజనులకు చెందిన 13మంది లబ్ధిదారులకు రూ.3.93లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలా మంది వైద్యం పొందడంలో సమస్యలను ఎదుర్కొంటారన్నారు.దాని వల్ల వారి ఆరోగ్యం మరింత క్షీణించి అవస్థలు పెరుగుతాయన్నారు.అలాంటి వారు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సనత్ నగర్ నియోజకవర్గంలోని వారికి సీఎంఆర్ఎఫ్ మంజూరుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నామన సంతోష్ కుమార్,శ్రీహరి,కిశోర్, కరుణాకర్ రెడ్డి,కూతురు నర్సింహ,శేఖర్, గోపిలాల్ చౌహాన్,ఆరిఫ్, బలరాం,అఖిల్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ అడుగుజాడల్లో నడుచుకోవాలి

## డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్,: సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గం లో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు. గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం వెంగళరావు నగర్ కాలనీ లో స్థానిక యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డాక్టర్ రవి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.సూర్యుడు అస్తమించని రాజ్యానికి పడమర దారిని చూపి భారత మాత తల మార్చిన విధాత మన జాతిపిత గాంధీజీ అని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి స్మరించుకున్నారు.

## గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ షెడ్యూల్డు క్యాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, తెలంగాణ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ గురువారం హైదరాబాద్ లోని భేల్ కమ్యూనిటీ సెంటర్ లో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కొడాలి సురేష్, వెంకటేష్, కోటేశ్వరరావు, పూలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, అహింస మార్గం ఎంచుకొని, దేశ ప్రజలకు మంచి సందేశాన్ని ఇచ్చారని అధ్యక్షుడు సురేందర్ కొనియాడారు.

# 25 సంవత్సరాల విజయవిహారం స్ఫూర్తిని కొనసాగిస్తాం : పాఠకులు

## విజయవిహారం పుస్తక కేంద్రం ప్రారంభం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిజయవిహారం పత్రిక ప్రారంభమై 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎల్బీనగర్‌లోని ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భవన్ లో పత్రికా పాఠకులు, అభిమానులతో కలిసి గురువారం ఆత్మీయ సమావేశం జరిగింది. జై భారత్ జాతీయ కార్యదర్శులు ఖదిజ్జసి లోకనాద్, రజనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఖదీజ్జాసి ఆరవిన్సరాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పత్రిక సంపాదకులు విజయవిహారం రమణమూర్తి మాట్లాడుతూ ప్రారంభ సంచిక నుంచే తెలుగు రాష్ట్రంలో విజయవిహారం ఒక సంచలనం అన్నారు. ఆ రోజుల్లో ప్రభుత్వాల అవినీతి మీద రాసినందుకు ...బాబాల అక్రమాల గురించి ప్రశ్నించినందుకు పత్రిక తీవ్రమైన నిర్బంధాన్ని, కేసుల్ని, అరెస్టులను ఎదుర్కొందన్నారు. పత్రిక ప్రారంభంలో ఏవిలువల కోసం పెట్టి పని చేశామో నేడు అదే విలువల కోసం జై భారత్ ఉద్యమం పలురాష్ట్రాల్లో సామాజిక మార్పుకు పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా విజయవిహారం పత్రికా పాత సంచికలతో పాటు జై భారత్ పబ్లికేషన్స్ తరపున ప్రచురించిన పుస్తకాలతో కూడిన విజయవిహారం అభిమానులు ప్రార ంభం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సోషలిస్టు మేధావి రామదాసు, దళిత్ కమెండో పత్రికా సంపాదకులు పిల్లి డేవిడ్ కుమార్‌లు పత్రిక గొప్పతనాన్ని విలువలను కొనియాడారు. ఈ సందర్భంగా విజయవిహారం పత్రికలో పని చేసిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి విజయవిహారం అభిమానులు, జై భారత్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు వంశీ, నాయకులు మల్లికావల్లభ, శేష, తెలుగు రాష్ట్రాల నాయకులు జీవి. రమణ, త్రిమూర్తులు, జీవన్ జోయెల్, వీరన్న, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలను కాపాడుకుందాం మతోన్మాద గాడ్సేలను తరిమికొడదాం : గూడ ఐలయ్య

కొంపల్లి మేజర్ న్యూస్ : గాంధీ ఆశయాలను కాపాడుకుందాం మతోన్మాద గాడ్సేలను తరిమికొడదామని ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం జగద్గిరిగుట్ట మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ కౌన్సిలర్ జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట కార్పొరేటర్ గూడవరమ్మ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ బ్రిటిష్ వారిని తరిమి కొట్టి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి భారత ప్రజలకు అందించిన అహింస వాది గాంధీ అని, భారతదేశ ప్రజలందరికీ స్వాతంత్ర ఫలాలు సమానంగా అందాలని భారత ప్రజలు సుఖంగా ఉండాలని కుల మతాలు లేని భారతదేశంలో ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని గాంధీ ఆశించారని అన్నారు. కొంతమంది మతోన్మాదులు మాత్మ గాంధీ ఆశయాలను తుంగలోకి గాడ్సే మతోన్మాదులు మతం మత్తులు ప్రజలపై రుద్దుతూ పాలిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాత్మగాంధీ ఆశయాలను అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాలు మైనార్టీలకు అండగా నిలుస్తూ గాంధీ ఆశయాలను అమలు చేస్తున్నారని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో మరణించిన వారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తూ మాత్మ గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జగద్గిరిగుట్ట కాంటెస్ట్ కార్పొరేటర్ గూడవరమ్మ, కాంగ్రెస్ నాయకులు ఏం



జనార్ధన్, కాంగ్రెస్ మహిళా నాయకులు జై మంగ, తిరుపతమ్మ, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, రేవంత్ రెడ్డి యువసేన సాయి, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు శ్రద్ధాంజలి ఘటించి పిల్లలకు పండ్లు పంచిపెట్టారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే ఇప్పటి సమస్యలకు నిదర్శనం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే ఇప్పటి సమస్యలకు నిదర్శం మని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో దుల్లపల్లి రోడ్డు వయా నూజివీడు సీడ్స్ నుండి ఒక కిలోమీటర్ మేర కొంపల్లి శివాలయం వరకు నడుచుకుంటూ వెల్లి బాబ్రా విల్లాస్, ఆదిత్య రాయల్ పార్క్, అపర్ణ పామ్ గ్రూప్స్, సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్-3లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదావు మూడు సంవత్సరాల నుండి ఆగిపోయిన దుల్లపల్లి వయా నూజివీడు సీడ్స్ నుండి కొంపల్లి శివాలయం వరకు రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృాఎష్టికి ఈ సమస్యను చేరవేసి నిధులు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. అనంతరం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తో మాట్లాడి అతి త్వరగా రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. పర్యటన పూర్తి చేసుకున్న అనంతరం పరివేక్షించిన పలు కాలనీలా సమస్యలను మున్సిపల్ కమిషనర్ కి తెలిపి.. త్వరగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, జై బేరి గోపాల్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఆంజనేయులు, రామ్ గౌడ్,కృాఎష్ణ, నాగేందర్, చందు నాయక్, కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.,.



**అభినందన** కవయిత్రి, యాంకర్ పద్మశ్రీలతను సినీనటుడు సాయికుమార్ సత్కరించారు. వారధి కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది. సినీనటుడు సాయికుమార్ , ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తనను అభినందించడం పట్ల పద్మశ్రీలత హర్షం వ్యక్తం చేసారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్



డాక్టర్స్ కాలనీ రోడ్ నెంబర్ 1 లోని గాంధీ విగ్రహం వద్ద, గురువారం గాంధి వర్ధంతి సందర్భముగా నివాళులు అర్పిస్తున్న కాలనీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, కార్యనిర్వాహక అధ్యక్షులు జిగిని రామ మూర్తి, ఉపాధ్యక్షులు జనార్దనరెడ్డి, ఆంజనేయులు,అనంతరెడ్డి, రాజమౌళి, అన్నారెడ్డి, శ్రీనివాస్ పాలుగోన్నారు.. **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్**

# ఉల్ఫత్ నగర్‌లో సీసీ రోడ్డు వేయిస్తా

## -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మౌలాలి ఉల్ఫత్ నగర్ మజీద్ వీధిలో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డు వేయిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఉల్ఫత్ నగర్ కాలనీ ,మజీద్ కమిటీల అధ్యక్షుడు మహ్మద్ హబీబుద్ధీన్ ఆధ్వర్యంలో స్ధానికులు, ఎమ్మెల్యేను కలిసి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ...రోడ్డు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ షౌకత్, మహ్మద్ షరీఫ్, అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీశ్రీశ్రీ జగదంబ దుర్గాదేవి జాతర వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధి న్యూ శివాలయ నగర్ లో శ్రీశ్రీశ్రీ జగదంబ దుర్గాదేవి జాతర వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరలో పాల్గొన్నారు. ప్రజలంతా అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగదంబ దేవి ఆలయ వ్యవస్థాపకులు దుర్గాదాస్ మహారాజ్, నాగరాజు, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృాఎష్ణ, సాయిలు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం వల్ల ఎంతో పుణ్యాం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని అద్దంకి దయాకర్ అన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ పట్టాభి రామాంజనేయ ఆలయ ప్రాంగణంలోని సాయిబాబా మందిరంలో గురువారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆలయ కమిటీ చైర్మన్ చల్ల సుధీర్ రెడ్డి, కమిటీ సభ్యులు గ్రామస్థుల సహకారంతో ప్రతి గురువారం అన్నదానం నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, ఇందులో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తనకు దయాకర్ వాగ్దాటి ఎంతో ఇష్టమని తమ ఆహ్వానాన్ని మన్నించి ఆయన విచ్చేసినందుకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రైతు వెల్ఫేర్ నాయకురాలు భవాని, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు టేకుల ప్రవీణ్ రెడ్డి, అరవింద్, రామచంద్ర నాయక్, మహేష్, భక్తులు పాల్గొన్నారు.

# 8,440 కోట్ల బల్దియా బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం

- బల్దియా వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్న మేయర్
- దివంగత మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ కు మృాఎతికి సంతాపం తెలిపిన సభ్యులు
- పాలక మండలి పై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం కలిగేలా పనిచేయా లన్న ఎంపీ ఈటల రాజేందర్
- పార్కులు, క్రీడా మైదానాలలో వసతుల కల్పనకు ప్రాధాన్యత కమిషనర్ ఇలంబర్తి





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నగర అభివృాఎద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కార్పొరేషన్ 10వ సాధారణ సమావేశం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో ముందుగా దివంగత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృాఎతికి కౌన్సిల్ సభ్యులు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతకు ముందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్ఎంసీ అంచనా బడ్జెట్ రూ.8,440 కోట్లకు ఆమోదించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.8,118 కోట్లతో రివైజ్డ్ బడ్జెట్ కు ఆమోదం తెలిపారు. సభ ప్రారంభానికి ముందు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ... జీహెచ్ఎంసీలో చేపట్టే మౌలిక సదుపాయాల అభివృాఎద్ధికి, సంక్షేమానికి నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన మేరకు గౌరవ ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తూ బల్దియా అభివృాఎద్ధికి తోడ్పాటు అందిస్తున్నందుకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో చేపట్టిన వివిధ అభివృాఎద్ధి పనులకు సంబంధించి ప్రస్తావించారు. నగర ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. నగర సమగ్ర అభివృాఎద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో అధికారులకు ప్రజాప్రతినిధులు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ... నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నగర అభివృాఎద్ధిపై దృాఎష్టి సారిస్తూ, నగరంలో నెలకొన్న సమస్యల పరిష్కారం దిశగా ఆలోచించాలని కోరారు. ప్రధానంగా శానిటేషన్ నిర్వహణ, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, నగర శివారు ప్రాంతాల అభివృాఎద్ధి పై చర్యలు తీసుకోవాలని, జీహెచ్ఎంసీ కి అధిక ఆదాయ వనరులు సమకూర్చడంపై ప్రత్యేక దృాఎష్టి సారించాలని కార్పొరేటర్లు కోరారు. నగరంలోని పలు కార్పొరేట్ పాఠశాలలు ట్యాక్స్ కట్టడంలేదని, స్పెషల్ డ్రైవ్ చేపట్టి ట్యాక్స్ రికవరీ చేయాలని సూచించారు. క్షేత్ర పరిధిలో పనులు జరిగేలా అధికారుల సేవలను వినియోగించాలని కోరారు. క్రీడా ప్రాంగణాలు/ మైదానాల అభివృాఎద్ధి, పార్కులలో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయా విభాగాల అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... నగరంలోని పార్కులు, క్రీడా మైదానాలలో అవసరమైన ఫెసిలిటీస్ కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. క్రీడా మైదానాలలో అవసరమైన ఆయా వసతులను సమకూర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఆయా వసతులకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామన్నారు. స్ట్రీట్ లైట్లకు సంబంధించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని, లైటింగ్ కు సంబంధించిన కాంట్రాక్టర్లను నియమించామని, త్వరితగతిన పూర్తి చేస్తారని తెలిపారు. ఎంపీ, ఎక్స్ అఫిషియో మెంబర్ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... పాలక మండలి పై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండేలా పనిచేయాలని సూచించారు. నగర ప్రజల సమస్యల పరిష్కారంలో అందరూ సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, నగరంలో సౌకర్యాలకు నోచుకొని ప్రాంతాలను గుర్తించి అభివృాఎద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని, నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నగరంలోని అన్ని నీటి వనరులు దుర్గంధ పూరితం కాకుండా మురికిని తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... సభ సాఫీగా జరిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. నగర అభివృాఎద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. బల్దియా అభివృాఎద్ధికి ప్రభుత్వం అన్ని విధాలు అండగా ఉందని తెలిపారు. సమస్యలను పరిష్కరించడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. శానిటేషన్ నిర్వహణలో సిబ్బందిని మరింతగా పెంచాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. సభ ప్రారంభం కాగానే సభ జరగకుండా అడ్డుకున్న బీ.ఆర్.ఎస్ సభ్యులను మేయర్ జీహెచ్ఎంసీ సెక్షన్ 89/1 ప్రకారం మార్షల్స్ తో బీ.ఆర్.ఎస్ సభ్యులను బయటకు తీసుకెళ్లారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, ఉపేందర్ రెడ్డి, రవి కిరణ్, అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, గీత రాధిక, పంకజ, నళిని పద్మావతి, యాదగిరి రావు, సుభద్రాదేవి, సెక్రటరీ సత్యనారాయణ, ఈ ఎన్ సి భాస్కర్ రెడ్డి, సి సి పి శ్రీనివాస్, ఆయా ఉన్నతాధికారులు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలమే దేశ స్వాతంత్ర్యం

### -కాలుష్య నియంత్రణ మండలి సభ్యకార్యదర్శి జి.రవి



సనత్ నగర్,మేజర్ న్యూస్: దేశ స్వాతంత్ర్యం అమరుల త్యాగ ఫలమని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యకార్యదర్శి జి.రవి అన్నారు.గురువారం అమరుల దినాన్ని పురస్కరించుకొని సనత్ నగర్ లోని మండలి ప్రధాన కార్యాలయంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ మాన,ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడారన్నారు.వారి త్యాగఫలాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందన్నారు.ప్రతిఒక్కరూ దేశభక్తిని, నీతి, నిజాయితీని అలవరచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళులు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బోరబండ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ కార్యాలయంలో గురువారం జరిగిన వర్ధంతి కార్యక్రమంలో కార్పొరేటర్ సతీమణి హబీబా సుల్తాన ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీ చిత్ర పఠానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుల్తాన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అహింసా మార్గంలో గాంధీ చేసిన పోరాట పఠాలు, దేశంలో సౌభ్రాతృత్వం నెలకొల్పడానికి గాంధీజీ చేసిన కృషిని మనమందరము గుర్తు చేసుకోవాల్సిన అవసరముందని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు అశోక్, కాంగ్రెస్ పార్టీ నేతలు ఆనంద్, రవీందర్, దేవేందర్, రజ్వి, వినయ్, ఇదాయత్, మహేందర్, మున్న, మల్లేష్ , అనిల్, సంజీవ, ఠాకుర్, ఫిరోజ్, శంకర్, వెంకట్ రెడ్డి, కృష్ణ , ప్రవీన్, శ్రవణ్ , లక్ష్మి, మున్ని బేగం, పద్మ, వైజయంతి, జరీనా, భాగ్యలక్ష్మి, రాము గౌడ్, పాష తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించవద్దంటూ నిరసన ధర్నా




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ పోలీస్ స్టేడియం గ్రౌండ్‌లో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించవద్దంటూ "ఉస్మానియా ఆసుపత్రి వద్దు- గోషామహల్ ముద్దు " అంటూ గురువారం గోషామహల్ పరిరక్షణ సమితి ఆల్ పార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానికులు,వివిధ పార్టీల నేతలుకల్సి నిరసన ధర్నా,ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అసోసియేషన్లవారు శుక్రవారం బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో పురుషోత్తం,ఆనంద్ గౌడ్,వంఖేషసింగ్,కె.డి. దినేష్,కె.దత్తు,కె.రాజేష్‌కుమార్,సురేష్ ముదిరాజ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ నిరసనను వ్యక్తంచేశారు.

## బౌద్ధనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్ జన్మదిన వేడుకలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్ జన్మదినం సందర్భంగా వారాసిగూడా లోని తన నివాసంలో మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్ పుష్పగుచం అందించి శుభాకాంఓలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియేట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి

### -డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో ఇంటర్మీడియేట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి విద్యా,అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. బంజారహిల్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవనంలో ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో డి.ఐ.ఈ.ఓ. ఒడ్డెన్నతోకల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలో 201 కేంద్రాల్లో ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి,2వ తేదినుంచి 22వ తేదివరకు జరుగనున్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రార్టీకల్ పరీక్షకు జిల్లానుంచి 78,870 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని, వార్షిక పరీక్షలు మార్చి నెల 5వ తేదినుంచి 25వ తేది వరకు 244 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9.00 గంటలనుంచి మధ్యాహ్నం 12.00 గంటలవరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 88,398 మంది,ద్వితీయ సంవత్సరంలో 1,05,920 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుఅవుతున్నారన్నారు. ఆ దిశగా అనుబంధ శాఖల అధికారులు పరీక్షల నిర్వహణలో సమర్ధవంతంగా పనిచేయాలని,జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని,నిరంతరం విద్యుత్,తాగునీరు, మెడికల్ శిబిరాలకు పారిశుద్య పనులకు ఏక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని,ఆర్టీసి బస్సులను పరీక్షల రూట్స్‌లో నడపాలన్నారు. ఈ సమావేశంలో డి.ఐ.ఈ.ఓ. ఒడ్డెన్న, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,పర్యవేక్షకులు మహ్మద్ జహీరుద్దీన్,ఆర్టీసి, పోస్టల్,పోలీస్, విద్యుత్, బల్దియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.